# పదునెనిమిది (18) సంఖ్యకు ప్రాముఖ్యత

పదునెనిమిదికి చాలా ప్రాముఖ్యం ఉంది. పురాణాలు, ఉపపురాణాలు, భారతంలో పర్వాల సంఖ్య, కావ్యాలలో వర్ణనలు అన్నీ పదునెనిమిది సంఖ్యతోనే ఉన్నవి.

**పురాణాలు 18.** అవి: బ్రాహ్మము, పాద్మము, వైష్ణవ, శైవ, భాగవత, భవిష్యోత్తర, నారదీయ, మార్కండేయ, ఆగ్నేయ, బ్రహ్మవైవర్త, లైంగ, వరాహ, స్కంద, వామన, మత్స్య, కూర్మ గరుడ, బ్రహ్మాండ అనే అష్టాదశపురాణాలు.

**ఉపపురాణాలు 18 :** సనత్కుమారీయం, నారసింహనీయం స్కాందము, శివధర్మము, దౌర్వాసము, నారదీయం, కపిలము, మానవము ఔశనము, బ్రహ్మాండం, వారుణము, కౌశికం, లైంగం, సాంబము, సౌరము, పారాశరము, మారీచము, భార్గవము. ఇవి 18 ఉపపురాణాలు.

**మహాభారత పర్వాలు-18** అవి: ఆది, సభా, అరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంతి, అనుశాసిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ ఇవి 18 పర్వాలు.



డాక్టర్ ప్రతాప దక్షిణామూర్తి దీక్షితులు

అలాగే **అష్టాదశ వర్ణనలు - 18:** నగర, సముద్ర, ఋతువు, చంద్రోదయ, అర్కోదయ, ఉద్యాన, సలిలక్రీడ, మధుపాన, రతోత్సవ, విప్రలంభ, వివాహ, పుత్రోత్పత్తి, మంత్ర, ద్యూత్, ప్రయాణ, నాయకాభ్యుదయ, శైల, యుద్ధవర్ణనలు ఇవి అష్టాదశవర్ణనలు.

ఓం శ్రీయైనమః

## అద్భుత ఫలితాల శివ లింగపూజా



ఆ. పరమశివుడు అభిషేక ప్రియుడని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఒక్కొక్క లింగాన్ని పూజించి అభిషేకించడం వల్ల ఒక్కొక్క ఫలితం ఉంటుందని లింగ